# సరదాగా మరి కాసేపు

గబ్బిట కృష్ణమోహన్



# సరదాగా మరికాసేపు

మరో పది 'వుడ్‌హౌస్' కథలు

గబ్బిట కృష్ణమోహన్

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్

**SARADAGA MARI KASEPU** – G. Krishna Mohan

ప్రచురణ నెం : 2350/488 వెల : **140/-**

ప్రతులు : 1000 ముఖచిత్రం, లోపలి బొమ్మలు : రాంపా

ప్రథమ ముద్రణ : డిసెంబర్, 2013

(2013 విశాలాంధ్ర ప్రచురణాలయం వజ్రోత్సవ సంవత్సరం)

ఆంగ్లమూలం : **PG Wodehouse** Reproduced by permission of the Estate of PG Woodhouse c/o M/s Rogers, Coleridge & White Ltd 20, Powis Mews, London W11 1JN

(c) **గబ్బిట కృష్ణమోహన్** :

105, Srinilaya Sagar View, 6-3-1099/1/9 Somajiguda, Hyderabad – 500 082.

Ph: 66105247 Cell: 9391015247 e mail : mohangabbita@gmail.com

ప్రతులకు:

**విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్**

గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్)

జి.ఎస్.ఐ. (పోస్ట్) హైదరాబాద్ – 068.

ఫోన్స్: 24224458/ 24224459.

E-mail : visalaandhraph@yahoo.com

www.visalaandhraphph.net

**విశాలాంధ్ర బుక్ హౌస్**

ఆబిడ్స్, సుల్తాన్‌బజార్ & బండ్లగూడ (నాగోల్)

విజయవాడ, విశాఖపట్నం, హన్మకొండ,

అనంతపురం, గుంటూరు, తిరుపతి, కాకినాడ

కరీంనగర్, ఒంగోలు, శ్రీకాకుళం, నల్లగొండ.

హెచ్చరిక : ఈ పుస్తకంలో ఏ భాగాన్ని కూడా పూర్తిగా గానీ, కొంత గానీ కాపీరైట్ హోల్డరు & ప్రచురణ కర్తల నుండి ముందుగా రాతమూలకంగా అనుమతి పొందకుండా ఏ రూపంగా వాడుకున్నా కాపీరైట్ చట్టరీత్యా నేరం.

- **ప్రచురణ కర్తలు**

ముద్రణ : విశాలాంధ్ర విజ్ఞాన సమితి ముద్రణాలయం, హైదరాబాద్.

# అంకితం

సునీత, రాజశేఖర్,

రాజ్యలక్ష్మి, అనూరాధా,

చిరంజీవులు కృష్ణకార్తిక్, సాయిక్షీరజ్

వెరసి మా కుటుంబానికి...

– రచయిత

# నా మాట

రెండు సంవత్సరాల కిందట పి.జి. వుడ్‌హౌస్ జన్మదినం (అక్టోబర్ 15) వేడుకగా రవీంద్రభారతిలో 'సరదాగా కాసేపు' పుస్తకావిష్కరణ సభ జరిగింది. అత్యంత పాఠకాదరణతో ఆ కథా సంకలనం రెండవ ముద్రణ కూడా పొందింది. అలాంటివే మరో పది వుడ్‌హౌస్ కథలు 'సరదాగా మరికాసేపు' పేరుతో యిప్పుడు మీ ముందుకు వచ్చింది.

'సరదాగా కాసేపు' రెండవ ముద్రణ, 'సరదాగా మరికాసేపు' మొదటి ముద్రణగా విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారి వజ్రోత్సవ సంవత్సరంలో జరగడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ యాజమాన్యానికి, సిబ్బందికి ధన్యవాదాలు. రసజ్ఞులైన పాఠకులకు కృతజ్ఞతలు.

తెలుగులో ఈ రచనకి అనుమతించిన కాపీరైట్ హోల్డర్సు Trustees of the Estate of Pg Woodhouse కి; ముఖ చిత్రం, లోపలి బొమ్మలతో పాటు ముందుమాట కూడా రాసిన మిత్రుడు రాంపా గారికీ కృతజ్ఞతలు.

- రచయిత

# ఇంతకంటే ఏంకావాలి!

నేనొక్కడినే నవ్వులతో ఉక్కిరి బిక్కిరై వెక్కిళ్లు పడడంకాదు. నా ఆనందం నా వాళ్ళందరికీ పంచాలి, పంచుకోవాలి అనే అభిలాషలోంచి అనువాద కలం పట్టారు కృష్ణమోహన్. రచయితకు కావాల్సిన లక్షణాలను అవగాహన చేసుకున్నాడు. ఆవాహన చేసుకున్నాడు. తెలుగు సంప్రదాయంలో పీ.జీ. వుడ్‌హౌస్ రచనల్ని ఆవిష్కరించడంలో తనకో పీట వేసుకున్నాడు. ఆ పీటకు గుర్తింపు వచ్చింది. అంటే – ఆ రచనలు తెలుగు ప్రతిబింబాలు. భూమి, నవ్య వారపత్రికల్లో ధారావాహికాలయ్యాయి.

ఓ ప్రముఖ ప్రచురణసంస్థలో ఆ రెండూ పుస్తకాలయ్యాయి. ఆ తర్వాత
విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ లో 'సరదాగా కాసేపు' పది కథలొకటై
చోటు చేసుకుంది. ఇప్పుడు ఆ మకుటం మధ్యలో 'మరి' చేరింది –
అంతకంటే ఏం కావాలి!

ఆయనకో శైలి ఏర్పడింది. ఆంగ్ల పాత్రలకు తెలుగు పేర్లు పెట్టడంలో, వేషభాషలు అద్దడంలో, నీగో లను తెలుగు వాళ్ళుగా మార్చడంలో చమత్కారం కృష్ణమోహనం. ఇంగ్లీషు చదవడం నేర్చుకోవాలి. పీజీ వుడ్‌హౌస్‌ని ఇంగ్లీషులో చదవాలి అనే ప్రేరణ కలిగించే యీ నవ్వులు చక్కటి హాస్య ప్రసాదాలు – అంతకంటే ఏం కావాలి!

ఇది

గుడ్డిగా ఒకరి నీడలో తన వెలుగుని చూసుకోవడం కాదు! ఆ నీడపై గౌరవాన్ని ప్రకటిస్తూ, అనుసృజిస్తూ తనేంటో చెప్పడంలో ధన్యత గబ్బిట గుప్పిట అయింది

అంతకంటే ఏం కావాలి!
తెలుగు సాహిత్యంలో అప్పటి, యిప్పటి వరవడిని మెదడు పట్టిన మంచి పాఠకుడు!
చదివే అలవాటుని వదలిపెట్టనివాడు!
అంతకంటే ఏం కావాలి!
ఏదో కావాలి? అంటే మాత్రం యీ పుస్తకం చదవాలి మరి. చదివింతరువాత ఏదీ కావాలనిపించలేదనుకోండి.
అప్పుడది ప్రశ్నకాదు.
రచయితకు సంతృప్తి, సార్థకత!
రచనా శ్వాస...

**– రాంపా**
(రచయిత, చిత్రకారుడు)

## ఇందులో...


1. శ్రీరాముడికి అగ్నిపరీక్ష 9

2. ప్రణయ తాండవం 28

3. ఫ్లాష్ నొక్కేవాడి ఫ్లాష్‌బ్యాక్ 48

4. సూపులో విషం 68

5. గౌతంరాజు గరీబీ హఠావో 91

6. ఘరానా దోపిడి 111

7. భాగోతులవారి నియమావళి 128

8. గతం పలకరించింది 147

9. పొగతాగనివాడు... 172

10. బొంబాయిలో భూకంపం 193

# శ్రీరాముడికి అగ్నిపరీక్ష

బీరాస్వామి గట్టిగా వూపిరి పీల్చొదిలి, 'బొత్తిగా తెలివంటూ లేని మూర్ఖుడిలా వున్నాడండీ! మూల మూలలా యాష్ ట్రేలు కోకొల్లలు పడున్నాయి, పలకరిస్తున్నట్టు మనల్నే చూస్తుంటాయి. అయినా యీ మహానుభావుడు అంత తెలివితక్కువ పనెందుకు చేశాడో తెలీడం లేదు,' అన్నాడు విసుగ్గా.

చచ్చిన చేపలాంటి పాలిపోయిన మొహమేసుకున్న కుర్రాడొకడు కాసేపటిముందు మా బార్లోంచి వెడుతూ కాల్తున్న సిగరెట్టుని చెత్తబుట్టలో పారేసిపోతే అగ్నిహోత్రంలా రాజుకుని బుట్టలోంచి మంటలు ఎగసిపడ్డందుకు అలా వ్యాఖ్యానించాడతను. అక్కడి ఔత్సాహిక అగ్నిమాపక సిబ్బందికి భయమేసింది. ముందే బ్లడ్ ప్రెషర్తో కొట్టుకుంటున్న జిన్నారావుకి అది మరికాస్త పెరిగి చొక్కా గుండీలు విప్పదీసుకు కూచున్నాడు. లిక్కరందించే నారాయుడైతే ఆప సోపాలు పడుతున్నాడింకా.

జరిగిందంతా చూస్తూ కేవలం వుదాసీన వైఖరిని అవలంబించినవాడు భాగోతుల సూతరాజుగారొక్కడే.

స్కాచ్ విస్కీలో నిమ్మకాయ డిప్ప వేసున్న గ్లాసు తీసుకుని ఒక గుక్క తాగి, 'పాపం ఆ కుర్రాడినని ఏం లాభ మండి, మన పానకుటీరంలో చెక్క బీరువాలు, భోషాణాలు లేవన్న సంగతి గుర్తుంచుకోవాలి. అవే వుండుంటే ఈకాలపు కుర్రాళ్ళు అలవాటు ప్రకారం సిగరెట్టుని వాటి మీద నలిపి పారేసుండేవాళ్ళు. అలాంటి సదుపాయాలు లేనందుకు ఆ కుర్రాడు చెత్తబుట్ట ఎంచుకున్నాడు, శ్రీరామరాజులా,' అన్నారు సూతరాజుగారు.

'దేనిలా?' అడిగాడు రమ్మారావు.

'ఎవర్లా?' సరిదిద్దాడు నారాయుడు.

తప్పయిందన్నట్టు చూశాడు రమ్మారావు.

'మా అన్నగారబ్బాయి భాగోతుల శ్రీరామరాజు, వస్తుతః కవి.'

'సీరామరాజు. సక్కటి పేరు,' నారాయుడు మెచ్చుకుంటూ అన్నాడు.

'మనిషి కుడా పేరుకు తగ్గట్టే మంచి ముఖవర్చస్సుతో, పెద్దపెద్ద కళ్ళతో, వయసుకి తగ్గట్టు ఆకర్షణీయంగా వుండే కుర్రాడు. ముఖ్యంగా చెప్పాల్సింది ముత్యాల్లాంటి చక్కటి పలువరస. పళ్ళ గురించి ముఖ్యంగా అని ఎందుకన్నా నంటే ఈ వృత్తాంతానికి నాంది వాటివల్లనే జరిగినందుకు,' అన్నారు సూతరాజుగారు.

'ఎవరినన్నా కొరికాడా సార్?' అడిగాడు నారాయుడు ఎగదోస్తూ.

'లేదయ్యా, లేదు. అసలు మావాడికి పళ్ళు లేకుండా వుంటే డెంటిస్టు దగ్గిరకి వెళ్ళుండేవాడు కాదు, వెళ్ళకుండా వుంటే ఆరోజున వైశాలీదేవిని కలిసుండేవాడు కాదు.'

'ఏది వైశాలి?'

'ఎవరు,' సరిదిద్దాడు నారాయుడు.

'ఛీ, వెధవ తప్పులు,' అన్నాడు రమ్మారావు.

ముత్యాలంపాడు జమీందారు భుజపతినాయుడు, భువనేశ్వరీదేవిగార్ల (సూతరాజుగారు చెప్పసాగారు) ముద్దుల కూతురు కుమారి వైశాలీదేవి. శ్రీరామరాజు – మేమంతా శ్రీరాం అని పిలుస్తాం – క్రమం తప్పకుండా ఆర్నెల్ల కోసారి చెకప్ కోసం విధిగా పళ్ళ డాక్టరు దగ్గిరకెడతాడు, అలాంటి అలవాటు ఆచరణలో పెట్టడం కష్టమే అయినా. నేనిప్పుడు చెప్పే కథ మొదలైనరోజు పొద్దున పళ్ళ డాక్టరు క్లినిక్‌కి వెళ్ళి ఖాళీగా వున్న వెయిటింగ్ రూములో కూచుని మూణ్ణెల్ల కిందటి మేగజీను – *ఇల్లస్ట్రేటెడ్ వీక్లీ ఆఫ్ ఇండియా* తిరగేస్తుంటే ఒక పడుచుపిల్ల తలుపులు తెరుచుకుంటూ లోపలికొచ్చింది. శ్రీరాం ఆమెని చూసీ చూడగానే ఛాతీలో ఎడం పక్కన బాంబు పేలినట్టయింది. చేతిలో వున్న మేగజీను గాల్లో యీదుతూ కాసేపటికి ఘనపదార్థంగా మారిన తరవాత ఎట్టకేలకి తను ప్రేమలో పడ్డట్టు గ్రహించాడు.

మా భాగోతుల వంశీకుల్లో చాలామంది మొదటిచూపులోనే ప్రేమలో పడినా శ్రీరాంలా సమంజసమైన కారణంతో పడ్డవాళ్ళు అతితక్కువ. ఆ యువతి అందంగా మెరిసిపోతోంది, ఆ సౌందర్యానికి ముగ్ధుడై మావాడా బంధంలో చిక్కుకున్నాడు. ఆ ఒక్కటే తతిమావాళ్ళ మినహాయింపుకి కారణం. కాసేపలా ఆమెని తేరిపార చూస్తూ గొంతులో బొమిక యిరుక్కున్న కుక్కలా గుటకలు మింగుతూ కూచుని ఆ పిల్ల ముఖంలో విచారం కమ్ముకున్నట్టు గుర్తించాడు. నాలుగు నెలల కిందటి *ఫిలిం ఫేర్* మేగజీన్ని యాథాలాపంగా తిరగేస్తూ దేనిగురించో ఆమె బాధపడుతున్నందుకు కళ్ళు బరువెక్కాయనుకుని శ్రీరాం ఆందోళన చెందాడు.

పళ్ళ డాక్టరుగారి వెయిటింగ్ రూము వాతావరణం మహిమవల్ల సాధారణ నియమాల్ని అధిగమించాలనిపిస్తుంది, దాంతో ధైర్యం పుంజుకుని పలకరించాడామెని.

'ధైర్యంగా వుండండి, కావలిసిందల్లా కాస్త గుండె నిబ్బరం. మహా అయితే ఏం చేస్తాడు, తల చుట్టూ చిన్న అద్దం లాంటిది చుట్టుకుని పళ్ళన్నీ చెక్ చేసి అంతా బానేవుంది, మరేం ఫరవాలేదు అంటాడంతే,' అని ధైర్యం నూరిపోశాడు.

మొట్టమొదటిసారి చిరునవ్వు చిందించిందా పిల్ల. చిరునవ్వే అయినా శ్రీరాం మరోసారి అదిరిపడేంత విశాలంగా నవ్వింది.

'నా బాధ డాక్టరుగారి చికిత్స గురించి కానేకాదండి. నేనుండే వూరు యిక్కడికి దూరం, బొత్తిగా పల్లెటూరు. టౌనుకొచ్చే అవకాశం నాకు దొరికేది ఏడాదికి రెండుసార్లు, అదికూడా మూడు నాలుగు గంటలపాటే. బజార్లు తిరుగుతూ విండో షాపింగ్ చెయ్యాలనుకుంటే తీరా యిక్కడెంతసేపు కాచుకోవాలో తెలీడంలేదు. మా వూరెళ్ళే రైలు సరిగ్గా రెండుం బావుకి బయల్దేరుతుంది, మరింక తిరగడానికెక్కడ కుదురుతుంది,' అని వివరించిందా పిల్ల.

అబలలకి సాయమందించే గుణం వున్నట్టుండి శ్రీరాంలోంచి ఎగిరే చేపలా పైకి తన్నుకొచ్చింది.

'నా బదులు మీరు ముందు వెళ్ళదలుచుకుంటే...'

'వొద్దండీ, నాకది నచ్చదు.'

'ప్లీజ్, మరేం ఫరవాలేదు. వెయిట్ చెయ్యటం నాకిష్టం. పైగా పాతవన్నీ చదివేందుకిదో గొప్ప అవకాశం కూడా.'

'సరే, నిజంగా మీకు అభ్యంతరం లేదంటే...'

ఆమె కోసం సింహాల్తో పోరాడాలన్నా, హిమాలయాల్నించి పూలు కోసి తెచ్చివ్వడానికైనా సిద్ధంగా వున్న శ్రీరాం, అబ్బే, అభ్యంతరం లేదన్నాడు. లోపలికెడుతూ నునుసిగ్గుతో కృతజ్ఞతాపూర్వకంగా ఆమె చూసిన చూపుకి శ్రీరాం పరిస్థితి తారుమారైంది. మైమరచిపోయాడు. సిగరెట్టు ముట్టించి పరధ్యానంలో పడ్డాడు. కాసేపటికామె బయటికొస్తుం డటం గమనించి మర్యాద చూపిస్తూ తక్కున లేచి, తాగుతున్న సిగరెట్టుని చెత్తబుట్టలోకి విసిరేశాడు.

అది చూసి కెవ్వున అరిచిందామె. శ్రీరాం గభాల్న బుట్టలోంచి సిగరెట్టు లాగేసి బయట పారేశాడు.

'పొరబాటైందండి. ఎందుకో ఎప్పుడూ యిలానే చేస్తుంటా. పరధ్యానం అనుకుంటా. ఏడాది లోపల యిప్పటికే రెండు ఫ్లాట్లు కాలబెట్టి బూడిద చేశా,' అన్నాడు తప్పుయినట్టు చిన్నగా నవ్వుతూ.

అది విని ఆ పిల్ల వూపిరి బిగబట్టి, 'కాల్చి నేలమట్టం చేశారా?'

'అంటే, నేలమట్టం కాలేదనుకోండి. ఆ రెండూ టాప్ ఫ్లోర్లో వున్న ఫ్లాట్లు.'

'అయినా వాటిని కాల్చి బూడిద చేశారా?'

'ఓ యస్, నా మూలానే కాలిపోయాయవి.'

'అబ్బో, అబ్బో!' అని కాసేపాలోచిస్తూ వుండిపోయి, 'వెల్, గుడ్ బై మిస్టర్...'

'శ్రీరామరాజు, భాగోతుల శ్రీరామరాజు. అందరూ శ్రీరాం అంటారు.'

'వెల్, గుడ్ బై మిస్టర్ శ్రీరాం. చాలా థాంక్స్.'

'నాటెటాల్, మిస్...'

'వైశాలి.'

'నాటెటాల్, మిస్ వైశాలీ. మై ప్లెజర్.'

ఆమె వెళ్ళిన కాసేపటికి డెంటిస్టు రూములో కుర్చీలో వాలి పడుకునుండగా అతని మనసు అంతులేని విచారంలో మునిగిపోయింది. అలా కావడం – పళ్ళ డాక్టరు చేపట్టిన చికిత్సవల్ల కాదండి, ఆయనైతే నోరు తెరిపించి చూసి, యీసారికి ఏమీ చెయ్యక్కర్లేదని జీవితం పూర్తిగా శూన్యమైందన్న బాధతో విషాదంగా నిట్టూరుస్తూ వదిలేశాడు. ఆ అందాలరాశిని మనసారా ప్రేమించాడు, కానీ మళ్ళీ ఎప్పటికీ కలిసే అవకాశం లేదు. సింగిల్ ట్రాకులో క్రాసయ్యే రైలుబండిలా వెళ్ళిపోయిందామె.

అందుకే రెండు మూడు రోజుల తరవాత పోస్టులో వచ్చిన వుత్తరం చూసి అతనెంత ఆశ్చర్యపడి వుంటాడో మీరే వూహించుకోండి. వుత్తరంలో యిలా రాసుంది:

ముత్యాలంపాడు దేవిడీ

ముత్యాలంపాడు రోడ్డు (పోస్ట్ అండ్ రైల్వే స్టేషన్)

డియర్ మిస్టర్ భాగోతుల శ్రీరామరాజూ,

ఆరోజున డెంటల్ క్లినిక్‌లో నువ్వు దయతో చేసిన సాయం గురించి మా చిట్టితల్లి తెగ మురుస్తూ చెప్పింది. నీపట్ల తనకి ఎంత కృతజ్ఞతా భావముందో చెప్పడానికి అలవికాదు. బజార్లో బట్టల షాపులు, నగల దుకాణాలు చూసు కుంటూ వెళ్ళడం తనకి మహా యిష్టం. నీవల్లనే యీసారి అలాంటి అవకాశం దొరికింది, లేకపోతే మళ్ళీ ఆరునెల్లపాటు దక్కేది కాదంటూ చెప్పింది.

పట్నంలో అందర్లా నువ్వు కూడా బిజీగా వుంటావనుకుంటా. అయినా వీలు చూసుకుని సావకాశంగా యిక్కడి కొచ్చి మాయింట్లో శనాదివారాలు కలుపుకుని కొన్నిరోజులు – వీలైతే మరిన్ని ఎక్కువ రోజులు గడిపితే నేను, నా భర్త సంతోషిస్తామయ్యా.

శుభాకాంక్షలతో

భువనేశ్వరీదేవి

నిమిషంపావు వ్యవధిలో శ్రీరాం ఆరుసార్లు ఆ వుత్తరం చదివి, అందులో ఏదన్నా సూక్ష్మంగా వ్యక్తీకరించిన భావం గుర్తించలేదేమోనని మరో పదిహేడుసార్లు సావకాశంగా చదివాడు. ఆ పిల్ల వెదుతూ వెదుతూ తన అడ్రసు బహుశా డాక్టరుగారి ఆఫీసులోంచి తీసుకునుండాలని వూహించడంతో వుత్సాహం రెట్టింపయింది. మొదటి కారణం – అంత గొప్ప అందాలరాశికి తెలివితేటలు కూడా అంతే గొప్పగా వున్నట్టు ఋజువు యీ వుత్తరం. ఇదంతా చూస్తుంటే దీని వెనకాల బలమైన కారణముందని తోచడం రెండోది. వయసులో వున్న పిల్ల అంతంత మాత్రపు పరిచయస్తుల్ని శనాదివారాలు కలుపుకుని కొన్నిరోజులపాటు – వీలైతే మరిన్ని ఎక్కువ రోజులు తమ యింటికొచ్చి గడపమని తల్లి చేత ఆహ్వానం పంపడంలో వున్న కిటుకు తనంటే ఆమెకి కూడా మంచి అభిప్రాయం కలిగినట్టుందని తనకి తానే చెప్పుకుని, దీనికి కారణం అదేననుకున్నాడు శ్రీరాం.

గభాల్న వెంటనే దగ్గిరున్న పోస్టాఫీసుకి పరిగెత్తుకెళ్ళి రేపే తను వస్తున్నట్టు శ్రీమతి భువనేశ్వరీదేవి పేరిట టెలిగ్రాం పంపించి యింటికొచ్చి బట్టలవీ సర్దుకుంటుంటే మనఃకుహరంలోంచి శ్రావ్యమైన సంగీతం ప్రవహించ సాగింది. ఇవన్నీ ఎలా వున్నా వాళ్ళతో కొన్నిరోజులు గడపమని వచ్చిన ఆహ్వానం సరిగ్గా సమయానికి వచ్చినట్టు తోచింది. శ్రీరాం రాత్రింబవళ్ళు ఆ పిల్ల ధ్యాసతోనే గడుపుతూ వుదాత్తమైన తన ప్రేమని గురించి సిగరెట్టు మీద సిగరెట్టు కాల్చి ఆలోచిస్తూ ఓరోజు రాత్రి తనుంటున్న యింటికి నిప్పు పెట్టాడు. వుండటానికి ఫరవాలేదనిపించినా కాలి బుగ్గయిన సోఫాలు, యితర వస్తువులు విషాదంగా కనిపిస్తుంటే కొన్నిరోజులపాటు వీటికన్నింటికీ దూరంగా వుంటమే మంచిదనిపించింది.

₹

మర్నాటి మధ్యాహ్నం రైల్లో ప్రయాణిస్తుంటే పట్టాల మీద టక్కుటక్కుమంటున్న చక్రాల చప్పుడు వైశాలి, వైశాలి అని పాడుతున్నట్టనిపించింది. నిశ్శబ్దంగా పెదిమెల మీదనే వైశాలి పేరు జపిస్తూ ముత్యాలంపాడు రోడ్డు స్టేషన్లో రైలు దిగాడు. అది చాలా చిన్న స్టేషను. అక్కడే దిగాలని రాసిందావిడ వుత్తరంలో. బయటికొచ్చి చూస్తే ఆ పిల్ల కారుతో తన కోసం నిలబడి వుండటంతో ఆ నిశ్శబ్దం గట్టి కేకగా మారింది.

ఆమె పక్కన ముందుసీట్లో కూచున్న మూడు నిమిషాలు ఆనందంతో పరవశించిపోయాడు. తనేమో యిక్క దున్నాడు, ఆమె కూడా యిక్కడే పక్కనుంది – నిజానికి యిద్దరం యిక్కడే కలిసి వున్నాం. ఈ భావన ఎంతో

మధురంగా వుందని ఆమెతో అనబోయి – తొందరపడుతున్నట్టు కనిపించకుండా – ఈ కలయిక శాశ్వతంగా వుండిపోతే ఎంత బాగుండని సూచనప్రాయంగానన్నా తెలిపితే మంచిదని ఆ ముక్క అనబోయే లోపల రోడ్డు పక్కన సిగరెట్టు దుకాణం ముందు వైశాలి కారాపింది.

'ఇప్పుడే నిమిషంలో వచ్చేస్తా. చక్రవర్తి సిగరెట్లు కావాలంటే తెస్తానన్నాను,' అందా పిల్ల.

శ్రీరాం గుండెల మీద ఎవరో చల్లటి చెయ్యి పెట్టినట్టయింది.

'చక్రవర్తా?'

'కెప్టెన్ చక్రవర్తి, ఆర్మీవాడు. మా గెస్టుల్లో ఒకడు. ధనుంజయేమో కొత్త పైపు కావాలన్నాడు, అదీ కొనాలి.'

'ధనుంజయ్?'

'ఆర్. ధనుంజయ్. పోలో గేములో మీకు ఆసక్తి వుంటే పేరు తెలిసే వుంటుంది. నేషనల్స్‌లో ఆడాడు.'

'అతను కూడా మీ గెస్టేనా?'

'యస్.'

'అయితే మీ యింట్లో పెద్దగుంపే గుమికూడిందన్నమాట.'

'అబ్బే, మరేమంత పెద్దగుంపు కాదు. వుండండి చూద్దాం ఎవరెవరో. చక్రవర్తితోపాటు ధనుంజయ్, ప్రకాశ్, భాను – యితనేమో టెన్నిస్ ఛాంపియన్, కేదార్, ఆ, అన్నట్టు అసలు మనిషి ప్రవీణ్ కుమార్ – గన్ పట్టుకుని వేటకెడు తుంటాడు, మీకు తెలుసేమో కూడా.'

శ్రీరాం గుండెల మీదున్న చల్లటి చెయ్యి యిప్పుడు మంచుగడ్డగా మారి గట్టిగా బిగుసుకుంది. ప్రేమికులంతా యిష్టమైన వారితో ఏకాంతంగా గడపాలనుకుంటారు. కేవలం తనూ, వైశాలీ మూడురోజులపాటు చెట్లు, చేమల్లో ఏకాంతంగా గడపొచ్చన్న ఆశతో యిక్కడికొచ్చాడు. తీరా యిక్కడేమో తనలాంటి వాళ్ళెంతో మందితో కిక్కిరిసి వుంది. వాళ్ళు కూడా ఎలాంటివాళ్ళు! వేటగాళ్ళు ... టెన్నిస్ ఛాంపియన్లు ... పోలో ప్లేయర్లు ... ఒక్కొక్కళ్ళు ఎలా వుంటారో వూహిస్తే – సన్నగా, పొడుగ్గా, మంచి కండబలంతో కొట్టుకుంటూ మోకాలుదాకా వచ్చే పొడుగాటి లెదరు బూట్లేసుకుని తిరుగుతూ నవమన్మథుల్లా సినిమాస్టార్లని మించేట్టు అనిపించారు.

అయినా మనసులో చిరు ఆశ రేగింది.

'వీళ్ళతో మిసెస్ చక్రవర్తి, మిసెస్ ధనుంజయ్, మిసెస్ ప్రకాశ్, మిసెస్ భాను, మిసెస్ కేదార్, మిసెస్ ప్రవీణ్ కుమార్లు కూడా వున్నట్టేగా మరి.'

'నో, నో. అయ్యో, వాళ్ళకింకా పెళ్ళిళ్ళు కాలేదు.'

'ఒక్కడికీ?'

'నో.'

చిరు ఆశ కాస్తా చిన్నపాటి దగ్గుగా మారి చచ్చిపోయి, 'ఓహో,' అని శ్రీరాం వూర్కున్నాడు.

ఆ పిల్ల దుకాణంలోకి వెళ్ళగానే కోపం ఎక్కువై బాధపడుతూ కూచున్నాడు. ఈ వెధవల్లో కనీసం ఒక్కడైనా పెళ్ళి చేసుకోనందుకు వొళ్ళు మండింది. వీళ్ళకి కాస్తన్నా యింగితజ్ఞానం వుండుంటే బాధ్యత కల పౌరుల్లా యేళ్ళకిందటే సంసారబాధ్యతలు నిర్వర్తించుండేవాళ్ళు. అబ్బే, అలాకాదే. స్వార్థప్రయోజనాల్ని దృష్టిలో పెట్టుకుని బాధ్యత గుర్తించ కుండా బ్రహ్మచారుల్లా మిగిలి చచ్చారు. ఈ స్వేచ్ఛాజీవితమే దేశాన్ని పట్టుకుని కుమ్మరిపురుగులా తొలిచేస్తోందను కున్నాడు.

వైశాలి వచ్చి పక్కన నుంచున్నట్టు గుర్తించి, 'ఆ?' అని అడిగాడు శ్రీరాం వులిక్కిపడుతూ.

'మిమ్మల్ని ఏమడిగానంటే, ''మీ దగ్గిర సిగరెట్ల స్టాకు దండిగా వుందా?'' అని.'

'ఓ, దండిగా వున్నాయి, థాంక్యూ.'

'గుడ్. అయినా మీకని కేటాయించిన రూములో కార్టను సిగరెట్లున్నాయి. మొగాళ్ళంతా బెడ్రూములోనే సిగరెట్టు తాగడానికి యిష్టపడతారెప్పుడూ, అవునా? అన్నట్టు ఒకటి కాదు, రెండు కార్టన్లు. ఒకటి ఫిల్టరున్నవీ, మరోటి ఫిల్టరు లేనివి. నాన్నగారే దగ్గిరుండి ప్రత్యేకంగా ఆ ఏర్పాట్లు చూసుకున్నారు.'

'చాలా మంచివారులా వున్నారాయన,' శ్రీరాం యాంత్రికంగా అని ఆలోచిస్తూ మౌనంగా వుండిపోగా ప్రయాణం సాగించారిద్దరూ.

₹

మా అన్నగారబ్బాయి శ్రీరాం (సూతరాజుగారు చెప్పసాగారు) ఆ టైములో విచారంగా, ఆందోళన చెందుతున్నట్టుగా, ముందుముందు ఏమేమి ఎదుర్కోవాలోనని భయపడుతున్నట్టుగా మీకు నేను విశదపరచినా, ముత్యాలం పాడు దేవిడీకి చేరుకోగానే ఆ పిల్ల తల్లిదండ్రులు – జమీందారు భుజపతినాయుడు, భువనేశ్వరీదేవి – అతన్ని స్వాగ తిస్తూ ఆదరించినందుకు సంతోషంగా కొత్త జీవితంలోకి ప్రవేశించినట్టు చేసిందని చెబితే యిప్పుడు సమాధానపడతా రనుకుంటా. చెప్పాలంటే, మావాడు తలుచుకుంటూనే భయపడిన చక్రవర్తుల్ని, ధనుంజయుల్ని కలిసి వాళ్ళంతా పనికి మాలిన శుంఠల్లా అనిపించి, వైశాలిలాంటి సౌందర్యరాశే కాదు, వాళ్ళ మొహాలు చూసి ఏ ఆడపిల్లా దగ్గిరకి రాదని శ్రీరాం గ్రహించినట్టు చెబితే నాకు చాలా ఆనందంగా వుండేదండి.

అయితే నేను వాస్తవాలకి కట్టుబడుండటం తప్పదు. ఆ యింటి యజమానులైన దంపతులు వుల్లాసంగా, వుత్సాహంగా వున్నా వాళ్ళ కలుపుగోలుతనం కుంగదీసింది. పైగా తన ప్రత్యర్థులు కలుపుమొక్కల్లాంటి వాళ్ళు కాదు, మగధీరుల్లా, ప్రతివాడూ వైశాలిని ఒకటే ఆరాధిస్తున్నట్టు గుర్తించి శ్రీరాంకి కత్తితో పొడిచినట్టయింది.

వీటన్నిటినీ మించింది ఆ దేవిడీ. శ్రీరాం ఆఖరి ఆశని ధ్వంసం చేసింది ఆ దేవిడీ స్వరూపమే. పాతకాలపు జమీం దారీల్లో మామూలైన రాజమహల్లాంటిది ఆ దేవిడీ. నలభై యాభై మంది హాయిగా వుండేందుకూ, సపర్యలు చేసే వంద మంది దాసదాసీ జనానికీ సరిపడేంత భవనం అది. 'చేతులు చాచటానికి సరిపడా యిల్లుండకపోతే అది యిల్లే కాదు,' అని వాళ్ళకి వాళ్ళు ఆరోజుల్లో చెప్పుకుంటూ వుండటం వూహించుకోవచ్చు మనం. అందుకే యీ బ్రహ్మాండమైన భవనం అవతరించింది. ఆహా, కవచాలు తొడుక్కుని యుద్ధానికి సన్నద్ధమైన రాకుమారులు ఒకప్పుడు యిక్కడే వుండే వారు కదా అని దాన్ని చూడగానే భావకవులు తలపోశారు. దీని నిర్వహణకి ఖర్చు తడిసి మోపెడవుతుందని ప్రాపంచి కులన్నారు. గుమ్మం దాటి లోపలికి వెడుతుంటే జబ్బు పడినట్టయి శ్రీరాం నిరాశ, నిస్పృహలకి లోనయ్యాడు.

అదృష్టవశాత్తు ఒకవేళ ఈ చక్రవర్తుల్తో, ధనుంజయుల్తో తలపడి వైశాలి మనసుని దోచుకున్నా యిలాంటి చోట పుట్టి పెరిగిన పిల్లని పట్నం తీసుకెళ్ళే ధైర్యం తనకున్నదా అని ప్రశ్నించుకున్నాడు. వుద్యోగం చెయ్యకపోయినా అతనికి ఆదాయంలో లోటులేదు. అంచేత పెళ్ళవగానే బ్రహ్మచారిగా యిప్పుడుంటున్న యింటినుంచి పెద్దయింటికి మకాం మార్చవచ్చు, కాదంటే శ్రీమంతులుండే చోటనే మకాం పెట్టవచ్చు. అయితే యింత పెద్ద దేవిడీకి అలవాటైన వైశాలి పట్నంలో అగ్గిపెట్టెల్లాంటి యిళ్ళలో యిరుగ్గా వున్నట్టు భావించదా?

డిన్నరుకు ముందు, డిన్నరు చేస్తుంటేనూ, ఆ తరవాతా శ్రీరాం బుర్ర యిలాంటి ఆలోచనల్తో నిండిపోయింది. పదకొండయ్యేసరికి ప్రయాణం బడలికకి నిద్దరొస్తోంది, పోయి పడుకుంటానని చెప్పగానే భుజపతినాయుడు ఆందోళన పడి రూముదాకా తీసుకెళ్ళి మంచి గృహస్తులా సౌకర్యాలన్నీ చక్కగా అమర్చారో లేదోనని చూశాడు.

ఆ తరవాత గంభీరమైన గొంతుతో ప్రశాంతంగా చెప్పాడిలా: 'త్వరగా నిద్రపోవడమనేది చాలా మంచి దబ్బాయ్. ఈకాలపు కుర్రాళ్ళు లేటుగా పడుకుంటూ ఆరోగ్యం పాడుచేసుకుంటున్నారు. అయితే నువ్వు మాత్రం యిప్పుడు బట్టలు మార్చుకుని చక్కగా డ్రెస్సింగ్ గౌన్ తొడుక్కుని ఒకటో రెండో సిగరెట్లు తాగి పన్నెండుకల్లా లైటార్పేసి పడుకుంటావనుకుంటా. నీ దగ్గిర సిగరెట్ల స్టాకు బానే వుందా? అయినా గదిలో పుష్కలంగా సిగరెట్లు పెట్టమని పని వాళ్ళకి చెప్పించాను. బెడ్రూములో మంచం మీద పడుకుని తాగే సిగరెట్టే రోజు మొత్తానికి హాయినిచ్చేదని నేనెప్పుడూ అంటూంటా. ఎవరూ రారు, డిస్టర్బ్ చెయ్యరు వగైరా వగైరా. సరే, వుత్తరాలేమన్నా రాసుకోవాలంటే యివిగో బోలెడు తెల్లకాగితాలు, ఆ పక్కనే చెత్తబుట్ట కూడాను. చెత్తబుట్ట చాలా ముఖ్యావసరం. వెల్, గుడ్ నైట్, మై బాయ్, గుడ్ నైట్.'

తలుపు మూసుకుంది. వూహించినట్టు శ్రీరాం డ్రెస్సింగ్ గౌన్లోకి మారి సిగరెట్టు వెలిగించాడు. ఇవి చేశాక టేబులు దగ్గిరకి కదిలాడు, వుత్తరాలు రాయడానికైతే కాదు. అతన్లో నిద్రాణంగా దాక్కున్న కవిరాజు బయటికొచ్చి వైశాలిని వుద్దేశిస్తూ ప్రేమగీతాలు రాయబూనాడు. సాయంత్రం నుంచి గుండెల్లో అలా అనిపిస్తుంటే అది బయటపడితే కాని నిద్ర పట్టదని తోచింది.

ఇంతవరకు మావాడు రాసిందంతా శవాలతో, ఆకలి బాధల్తో కనీసం అంత్యప్రాస కూడా లేని అభ్యుదయ కవిత్వం అని యిక్కడ చెప్పుకోవాలండి. బాల్కనీలో పడుతున్న పండువెన్నెల మూలాన మనసులో తట్టిన మాటలు – ప్రేమ, చీమ, దోమతోపాటు కళ్ళు, నక్షత్రాలు మొదలైనవి.

నల్లగా చీకటిలాంటి కళ్ళు, *రాశాడు శ్రీరాం* ...
తియ్యటి అధరాలు, *రాశాడు శ్రీరాం* ...
ఆహా, పెనుచీకటి లాంటి కళ్ళు ...
ఆహా, ప్రేమ ...
ఆహా, దోమ ...
ఓహో, పెదిమ ...

చదివి చూసి, నిరాశతో సణుక్కుంటూ కాగితం చింపేసి చెత్తబుట్టలో పారేశాడు.

నా ఆత్మను దహించే నల్లటి నయనాలు,
నా గుండెల్ని పిండే తీయటి అధరాలు,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Saradaga+Marikasepu**

* * *